
శంకర్‌నగర్‌లో మేయర్‌ అమర్‌సింగ్‌ తదితరులు


గోకుల్‌నగర్‌ ఆలయంలో కుంకుమార్చనలో ..


ఈస్ట్‌ ఆనంద్‌బాగ్‌లో అన్నపూర్ణాదేవిగా..


భవానీనగర్‌ కాలనీలో..


అల్వాల్‌లో లలితాదేవిగా అమ్మవారు

అన్నపూర్ణా దేవీ నమోస్తుతే


సంతోష్‌నగర్‌లోని అంబా భవానీ ఆలయంలో..

ఉప్పల్‌/మల్కాజిగిరి జోన్‌ పరిధిలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు అన్నపూర్ణాదేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆదివారం ప్రజా ప్రతినిధులు ప్రత్యేకపూజలు నిర్వహించి అనంతరం అన్నదానంలో పాల్గొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవిస్తూ.. అమ్మవారి ఆశీర్వాదం పొందాలని ఆకాంక్షించారు.
– ఉప్పల్‌, మల్కాజిగిరి జోన్‌ బృందం.


వరసిద్ధి వినాయక ఆలయంలో కార్పొరేటర్‌ సునీత


మారుతీనగర్‌లో గాయత్రీ దేవి..


ఓల్డ్‌ మల్కాజిగిరిలో మహాలక్ష్మి..


త్రిపురసుందరీ దేవిగా దర్శనం


సాయినగర్‌ ఫ్రెండ్స్‌ అసోసియేషన్‌..


శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో..


శ్రీ మహంకాళి దేవాలయంలో..


ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వజ్రేష్‌యాదవ్‌


ఓల్డ్‌ మల్లాపూర్‌లో మందముల పరమేశ్వర్‌రెడ్డి


చాణక్యపురి కాలనీలో కార్పొరేటర్‌ పన్నాల దేవేందర్‌రెడ్డి


శ్రీకట్టమైసమ్మదేవాలయంలో మేయర్‌ అమర్‌సింగ్‌

అలరించిన సాంస్కృతిక ప్రదర్శన


మినీ శిల్పారామంలో ప్రదర్శనతో కళాకారులు

ఉప్పల్‌: ఉప్పల్‌ శిల్పారామంలో నిర్వహించిన బతుకమ్మ, దసరా సంబరాల్లో భాగంగా శ్రీ సత్యసాయి నృత్య అకాడమీ గురువు చంద్రశేఖర్‌ శిష్య బృందంచే నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గజవదన బేడువే, బ్రహ్మాంజలి, వరవీణా, శృంగార లహరి, కామాక్షి, స్తుతి, సరస్వతీ కీర్తన, అష్టలక్ష్మి, చంద్రచూడ తదితర అంశాలను కళాకారులు ప్రదర్శించి ఆకట్టుకున్నారు.

ఉద్యమకారుల ఫోరం నూతన కమిటీ



అల్వాల్‌: తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం ఆత్మగౌరవం కోసం గత ఆరేళ్లుగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పనిచేస్తుందని ఫోరం సభ్యులు తెలిపారు. ఆదివారం అల్వాల్‌లోని ప్రొఫెసర్‌ జయశంకర్‌ విగ్రహం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నూతన రాష్ట్ర కమిటీ సభ్యులను ప్రకటించారు. రాష్ట్ర అధ్యక్షులుగా చీమ శ్రీనివాస్‌, ప్రధాన కార్యదర్శిగా పట్లోళ్ల సురేందర్‌రెడ్డి, మీడియా అధికార ప్రతినిధిగా తాడురి గగన్‌కుమార్‌, మహిళ వర్కింగ్‌ ప్రెసిడెంట్‌గా అనంతలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా జానకి రెడ్డి, ఉపాధ్యక్షులుగా వీరస్వామి, ఇందర్‌కుమార్‌, కోశాధికారిగా జంగా సుదర్శన్‌, కొండాస్వామి శివకుమార్‌ నేత ప్రమాణస్వీకారం చేశారు. రాంబాబు కిరణ్‌కుమార్‌ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే సమస్యలు పరిష్కరించండి

మల్కాజిగిరి: నియోజకవర్గంలో రైల్వే సమస్యలను పరిష్కరించాలని బస్‌ అండ్‌ ట్రైన్‌ ట్రావెలర్స్‌ అసోసియేషన్‌ కార్యదర్శి నూర్‌ కేంద్రమంత్రి కృష్ణారెడ్డికి విజ్ఞప్తి చేశారు. గౌతంనగర్‌, వాజపేయినగర్‌, ఆల్వాల్‌ లయోలా కాలేజీ ప్రాంతాల్లో ఆర్‌యూబీ లేదా ఆర్‌ఓబీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. మౌలాలి నుంచి సనత్‌నగర్‌ బైపాస్‌ లైన్‌ ఉందని, ఎంఎంటీఎస్‌ రైళ్లు నిలపడానికి ఆనంద్‌బాగ్‌, లయోలా వద్ద స్టేషన్లు ఏర్పాటు చేయాలని కోరామన్నారు. హైదరాబాద్‌ డివిజన్‌లో నాలుగు టర్మినల్‌ పాయింట్స్‌ మాత్రమే ఉన్నాయని, మల్కాజిగిరి స్టేషన్‌ను అభివృద్ధి చేశారని, కాచిగూడలో రద్దీని తగ్గించేందుకు మల్కాజిగిరిలో పలు ఎక్స్‌ప్రెస్‌ రైళ్లను నిలిపే అవకాశం కల్పించాలని కోరామన్నారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు.

బతుకమ్మ వేడుకలు



అల్వాల్‌: ఓల్డ్‌ అల్వాల్‌ అంజనాపురి కాలనీలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు బతుకమ్మలను పేర్చి వైభవంగా సంబరాలు జరిపారు. బీజేపీ రాష్ట్ర ఓబీసీ పబ్లిసిటీ సెక్రటరీ మొయి సుజాత, ప్రసన్న, నందం దివాకర్‌, టీమ్‌ సాయి, దండుగుల వెంకటేష్‌, మల్లికార్జున్‌గౌడ్‌ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వృద్ధుడి మృతి

మల్లాపూర్‌: చికిత్స పొందుతున్న ఓ వృద్ధుడు మృతి చెందిన ఘటన నాచారం పోలీస్‌స్టేషన్‌ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాచారం వైజయంతి థియేటర్‌ ఫుట్‌పాత్‌పై అపస్మారక స్థితిలో ఉన్న యాచకుడిని చికిత్స నిమిత్తం నాచారం పోలీసులు గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అతడు మృతి చెందాడు. సమాచారం తెలిసిన వారు నాచారం పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలన్నారు. కేసును దర్యాప్తు చేస్తున్నారు.

రామలింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు



కీసర: కీసరగుట్టలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం నిర్వహించిన స్వామివారి అభిషేకంలో డీసీపీ పద్మజ కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దుర్గాదేవి మండపంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ సంప్రదాయం ప్రకారం డీసీపీ పద్మజను ఆలయ చైర్మన్‌ నాగలింగం శేషవస్త్రంతో సన్మానించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి కట్ట సుధాకర్‌రెడ్డి, దేవస్థానం సిబ్బంది, అర్చకులు, కీసర ఇన్‌స్పెక్టర్‌ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి చేసుకుంటానని మోసం

సైదాబాద్‌: పెళ్లి చేసుకుంటానని చెప్పి యువతులను మోసం చేసిన వేర్వేరు ఘటనల్లో ఇద్దరిపై కేసు నమోదైన ఘటన సైదాబాద్‌ పోలీస్‌ స్టేషన్‌ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌ రాష్ట్రం బరేలీకి చెందిన యువతి (20) నగరానికి వచ్చి షూటింగ్‌, మోడలింగ్‌ రంగంలో పనిచేస్తూ సైదాబాద్‌ కరణ్‌బాగ్‌లో ఉంటుంది. 2021లో ఓ షూటింగ్‌లో యాకత్‌పురాకు చెందిన సయ్యద్‌ నిహాల్‌ ఖాద్రీతో పరిచయమైంది. ఆ తర్వాత ప్రేమిస్తున్నానని.. పెళ్లి చేసుకుంటానని చెప్పడంతో నాలుగేళ్లుగా శారీరకంగా కలుసుకున్నారు. ఇటీవల సదరు యువతి పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేయగా నీది వేరే కులమని.. పెళ్లి చేసుకోవడం కుదరని చెప్పడంతో తనను పెళ్లి పేరుతో మోసం చేశాడని సైదాబాద్‌ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

కోచింగ్‌ సెంటర్‌లో పరిచయమై..

ఆసిఫ్‌నగర్‌కు చెందిన యువతి (21) 2022లో దిల్‌సుఖ్‌నగర్‌లోని ఓ సెంటర్‌లో కానిస్టేబుల్‌ పరీక్షల కోచింగ్‌ తీసుకుంటున్న సమయంలో అక్కడ మహేందర్‌తో పరిచయమైంది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి యువతిని లొంగదీసుకున్నాడు. పలుసార్లు ఓయోలో కలుసుకునేవాడు. అతడి కుటుంబ సభ్యులు సైతం పెళ్లి చేస్తామని ఒప్పుకున్నారు. అయితే ఇటీవల పెళ్లి ప్రస్తావన తీసుకురాగా.. అతను ఒప్పుకోవటం లేదని తనను మోసగించిన మహేందర్‌పై చర్యలు తీసుకోవాలని యువతి సైదాబాద్‌ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసును దర్యాప్తు చేస్తున్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు



మల్లాపూర్‌: నాచారం హెచ్‌ఎంటీనగర్‌ వద్ద బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయక్‌ ఆధ్వర్యంలో ఆదివారం బీజేపీ సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యఅతిథిగా ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్‌ కల్యాణ్‌నాయక్‌ హాజరై మాట్లాడారు. ప్రజలు పెద్ద ఎత్తున బీజేపీ సభ్యత్వాలను తీసుకుంటున్నారని, పార్టీ పట్ల విశ్వసంతోనే సభ్యత్వాలను పొందుతున్నారన్నారు. గోపాల్‌గౌడ్‌, బాలచందర్‌, మల్కా ప్రకాష్‌, రాగిరి మోహన్‌రెడ్డి, వెంకట్‌నాయక్‌, నరేష్‌, మణికంఠ, శివ నాయక్‌, కుమార్‌ తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాలను తొలగించండి

మల్లాపూర్‌: అధికారుల అలసత్వం, పర్యవేక్షణలోపంతో మల్లాపూర్‌లో ఎక్కడ పడితే అక్కడ చెత్త దర్శనమిస్తోంది. బ్యాంక్‌ కాలనీకి వెళ్లే దారిలో గత వారంరోజులుగా చెత్త తొలగించకపోవడంతో స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డెంగీ, మలేరియా వంటి విషజ్వరాలు ప్రబలుతుంటే వ్యర్థాలతో ప్రజలు భయాందోళనకు గురౌతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వ్యర్థాలను తొలగించాలని కోరుతున్నారు.


బ్యాంక్‌ కాలనీకి వెళ్లే రహదారి పక్కన..

క్రీడలతో పరిపూర్ణ ఆరోగ్యం



శామీర్‌పేట్‌: క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు పరిపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ అన్నారు. జీఎస్‌ఆర్‌ ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో ఆదివారం శామీర్‌పేట్‌ మండలం తుర్కపల్లి గ్రామంలో క్రికెట్‌ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ ఈటల టోర్నమెంట్‌ను ప్రారంభించారు. సోదరభావాన్ని పెంపొందించుకోవడంలో క్రీడలు ఎంతగానో దోహదపడతాయని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

హస్తకళల ప్రదర్శనకు అనూహ్య స్పందన


కళా ఉత్పత్తులను పరిశీలిస్తున్న వినియోగదారులు


వస్త్రాలను పరిశీలిస్తున్న వినియోగదారులు

అల్వాల్‌: నగర ప్రజలకు ఫ్యాషన్‌ వస్త్రాలను ఒకే వేదికపై అందించేందుకు కళా సిల్క్‌ ఆధ్వర్యంలో అల్వాల్‌లోని శ్రీసాయి గార్డెన్‌ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన హ్యాండ్లూమ్‌ సిల్క్‌ ఎక్స్‌పో ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంటోంది. పోచంపల్లి బెడ్‌షీట్స్‌, లక్నో చికెన్‌ కుర్తీస్‌, బాగల్పూర్‌ సిల్క్‌ శారీస్‌, ఖాదీ షర్ట్స్‌, కశ్మీరీ సిల్క్‌ శారీస్‌, వన్‌గ్రామ్‌ గోల్డ్‌ జువెలరీ, మంగళగిరి, ధర్మవర, ఉప్పాడ చీరలు మహిళలను ఆకర్షిస్తున్నాయని నిర్వాహకులు వికాస్‌ జైన్‌ తెలిపారు. దసరా, దీపావళి పండుగల సందర్భంగా నూతన కలెక్షన్లు వచ్చాయని, ఈనెల 25 వరకు ఉదయం 11 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అందుబాటులో ఉంటుందన్నారు.

హస్త శిల్పి కళా ఉత్పత్తుల ప్రదర్శన..

ఉప్పల్‌: ఉప్పల్‌ కేకేఆర్‌ గార్డెన్‌లో స్వదేశీ హస్తశిల్పి కళా ఉత్పత్తుల ప్రదర్శన ఆకట్టుకుంటోంది. అన్ని వయస్సుల వారి అభిరుచులకు అనుగుణంగా ఆధునిక ఫ్యాషన్‌ డిజైన్లతో ఉత్పత్తులు మహిళలను ఆకర్షిస్తున్నాయి. జమ్మూకశ్మీర్‌ ఎంబ్రాయిడరీ శారీస్‌, ధర్మవరం, వెంకటగిరి, గద్వాల, పోచంపల్లి పట్టు చీరలు ఆకట్టుకుంటున్నాయి. వీటితో పాటు డ్రెస్‌ మెటీరియల్స్‌ తదితర ఉత్పత్తులు ప్రదర్శనలో ఉన్నట్లు నిర్వాహకులు తెలిపారు.

కుట్టుమిషన్ల పంపిణీ

మల్లాపూర్‌: ఎక్స్‌ట్రామైల్‌ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మల్లాపూర్‌లో నడిపిస్తున్న సబల మహిళా నైపుణ్యాభివృద్ధి సంస్థలో 5వ బ్యాచ్‌లో ఉచితంగా కుట్టుమిషన్‌ శిక్షణ పూర్తి చేసుకున్న 5 మంది మహిళలకు కుట్టు మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎక్స్‌ట్రామైల్‌ సంస్థ వ్యవస్థాపకుడు నాగ మోహన్‌ మట్లాడుతూ.. మహిళలు స్వయం ఉపాధి కోసం వారికి ఉచితంగా కుట్టు మిషన్లు ఇచ్చేందుకు వచ్చిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్‌లో మెళకువలు, శిక్షణ ఇచ్చిన కోచ్‌ పద్మ, ఉమను సత్కరించారు. సెంటర్‌ సంచాలకులు చేగూరి సరిత, నరేందర్‌లను అభినందించారు. పల్లె సృజన సంస్థ అధ్యక్షులు బ్రిగాడియర్‌, గణేష్‌, జేడీ ఫౌండేషన్‌ కన్వీనర్‌ మురళిమోహన్‌, అమెరికా సంస్థ ప్రతినిధులు రవి, శరత్‌చంద్ర పాల్గొన్నారు.


మహిళలకు కుట్టుమిషన్లను అందజేస్తున్న దృశ్యం

రాష్ట్ర ఏర్పాటులో ఉద్యమకారుల పాత్ర కీలకం


జవహర్‌నగర్‌లో సమావేశమైన తెలంగాణ ఉద్యమకారులు

జవహర్‌నగర్‌: జవహర్‌నగర్‌ కార్పొరేషన్‌ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు పిన్నోజు సుధాకర్‌చారి ఆధ్వర్యంలో ఆదివారం జవహర్‌నగర్‌ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర సంఘం అధ్యక్షుడు చీమ శ్రీనవాస్‌రావు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఉద్యమకారుల పాత్ర కీలకమన్నారు. ఉద్యమకారుల భవిష్యత్తు కోసం పోరాడుదామన్నారు. కాంగ్రెస్‌ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని కోరారు. అనంతరం ఉద్యమకారులకు ధ్రువీకరణ పత్రం, జ్ఞాపికను అందచేశారు. కార్యక్రమంలో నేతలు జిట్టా శ్రీనివాస్‌రెడ్డి, పరుశురాం, ప్రకాష్‌, నర్సింహా, మహేష్‌, ఎల్లస్వామి, సిద్దులు యాదవ్‌, వెంకటేష్‌గౌడ్‌, సోమయ్యగౌడ్‌, బాల్‌ నర్సింహా, సిద్దిరాములు, ఎం.ఎస్‌.చారి, జేమ్స్‌ తదితరులు పాల్గొన్నారు.

హిందూ సమాజంలో శక్తి ఆరాధన విశిష్టమైనది

- ఆర్‌ఎస్‌ఎస్‌ సహక్షేత్ర ప్రచారక్‌ శ్రీరాం భరత్‌
- నాచారం, రామంతాపూర్‌లో పద సంచాలన్‌


పద సంచాలన్‌లో పాల్గొన్న స్వయం సేవకులు

మల్లాపూర్‌: హిందూ సమాజంలో శక్తి ఆరాధన చాలా విశిష్టమైయినదని ముఖ్య వక్త ఆర్‌ఎస్‌ఎస్‌ సహక్షేత్ర ప్రచారక్‌,దక్షిణ మధ్య క్షేత్రం శ్రీరాం భరత్‌, డిప్యూటీ సర్వేయర్‌ జనరల్‌ పంకజ్‌ మిశ్రాలు అన్నారు. ఆదివారం సాయంత్రం రాష్ట్రీయ స్వయం సేవక్‌ సంఘ్‌ ఉప్పల్‌బాగ్‌ విజయదశమి ఉత్సవాలను నాచారం ఢిల్లీ పబ్లిక్‌ స్కూల్‌లో నిర్వహించారు. ముందుగా దుర్గానగర్‌, బాబానగర్‌, రాంరెడ్డినగర్‌, నాచారం విలేజ్‌, సావర్కర్‌నగర్‌ మీదుగా ఢిల్లీ పబ్లిక్‌ స్కూల్‌ వరకు ఆర్‌ఎస్‌ఎస్‌ పద సంచాలన్‌ చేశారు. అనంతరం శ్రీరాం భరత్‌, మాట్లాడుతూ.. ఆర్‌ఎస్‌ఎస్‌ 100 ఏళ్ల శత జయంతిలోకి అడుగుపెడుతున్న సందర్భంలో విజయదశమి ఉత్సవాలను నిర్వహించుకోవడం హర్షణీయమన్నారు. ఈ విజయదశమి చాలా విశేషమైనదన్నారు. సమాజ మార్పుకోసం సంఘ్‌ శతజయంతిలో సంఘం సమాజానికి పంచ పరివర్తన పేరుతో మంచి సందేశాన్ని ఇస్తుందని తెలిపారు. ఈ పంచవర్తన్‌లో సామాజిక సామరస్యత, పర్యావరణ పరిరక్షణ, కుటుంబ ప్రభోదన్‌, స్వభావన, నాగరిక శిష్టాభాగ్‌ ద్వారా సమాజంలో మార్పును తీసుకురావాలని సూచించారు. మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌, డీపీఎస్‌ చైర్మన్‌ మల్కా కొమురయ్య, ఉప్పల్‌ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, బాగ్‌ సంఘ్‌ చాలక్‌ అంకం శంకర్‌ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విజయదశమి ఉత్సవ ర్యాలీ..

రామంతాపూర్‌ : రాష్ట్రీయ స్వయం సేవక సంస్థ ఆధ్వర్యంలో రామంతాపూర్‌ గణేష్‌నగర్‌, అరోరా కళాశాల నుంచి పాలిటెక్నిక్‌ కళాశాల వరకు విజయదశమి ఉత్సవ ర్యాలీని ఆదివారం నిర్వహించారు. ర్యాలీకు స్వాగతం పలుకుతూ మాజీఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్‌ ఉపాధ్యక్షుడు హనుమంతరావు లు మాట్లాడుతూ హిందూ ధర్మం గంగానదిల పవిత్రమైందని పూర్వం ధర్మంపై ఎన్నో దాడులు జరిగిన అది గంగానది ప్రవాహం వలే నిరంతరం ప్రవహిస్తూనే ఉంటుందన్నారు. యువత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని విదేశీ యువత మన సంస్కృతి, సంప్రదాయాలపై ఆసక్తి పెంచుకుంటున్నారన్నారు. ఆర్‌ఎస్‌ఎస్‌ బాగ్‌ సంచాలక్‌ ప్రవీణ్‌కుమార్‌, చింతామణి చంద్రమౌళి, సురేఖ, సోమ శ్రీనివాస్‌ శివాజీ యూత్‌ అసోసియేషన్‌ సభ్యులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శ్రీరాం భరత్‌


ప్రార్థనలో ఎంపీ ఈటల, సుభాష్‌రెడ్డి